క్లుప్తంగా

దిశ యాప్‌తో మహిళలకు రక్షణ



కపిలేశ్వరపురంలో దిశ యాప్ డౌన్‌లోడ్ చేయిస్తున్న మహిళా పోలీసులు

కపిలేశ్వరపురం: దిశ యాప్‌తో అసాంఘిక శక్తుల నుంచి రక్షణ లభిస్తుందని అంగర ఎస్సై జి.చంటి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మంగళవారం అంగర, కపిలేశ్వరపురం గ్రామాల ప్రధాన రహదారుల మీదుగా రాకపోకలు సాగించే వారికి దిశయాప్‌పై అవగాహన కల్పించారు. వారి సెల్‌ఫోన్లలో దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసి వినియోగ తీరును వివరించారు. మండలంలోని 19 గ్రామాల సచివాలయాల్లోని మహిళా పోలీసులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శివ భగవాన్‌కు ఎంపీ అనూరాధ పరామర్శ



మండపేటలో శివభగవాన్‌ను పరామర్శిస్తున్న ఎంపీ

మండపేట: రోడ్డు ప్రమాదంలో కాలికి గాయమై ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న వైఎస్సార్ సీపీ యువజన విభాగం నాయకుడు శివ భగవాన్‌ను మంగళవారం ఆయన నివాసంలో అమలాపురం ఎంపీ చింతా అనూరాధ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి రాధాకృష్ణ, నక్కా సింహాచలం తదితరులు ఉన్నారు.

కేశవరంలో విజయ గణపతి హోమం



కేశవరంలో గణపతి హోమం చేస్తున్న పూజారులు

మండపేట: మండలంలోని కేశవరంలో మంగళవారం విజయ గణపతి హోమం నిర్వహించారు. కార్తిక పూజల నేపథ్యంలో మంగళవారం డిసెంబర్ 10 వరకూ పూజలు కొనసాగనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



క్రీడా దుస్తుల పంపిణీ అనంతరం విద్యార్థులతో సర్పంచ్ ఆరిఫ్, ఉపాధ్యాయులు

రాయవరం: మండలంలోని సోమేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ సెలక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. పాఠశాల హెచ్ఎం ఆర్.దయామణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్–14, అండర్–17 విభాగాల ఖో–ఖో, కబడ్డీ, త్రోబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన 37 మంది క్రీడాకారులతో పాటుగా, రాష్ట్ర స్థాయికి ఎంపికైన ఇరువురు క్రీడాకారులకు మెడల్స్ బహూకరించారు. అలాగే క్రియ సొసైటీ స్పాన్సర్ చేసిన రూ.6 వేల విలువైన 18 స్పోర్ట్స్ టీ షర్ట్స్‌ను క్రీడాకారులకు సర్పంచ్ ఆరిఫ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ వరప్రసాద్, విద్యా దాత లక్ష్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టరు జగదీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ దరఖాస్తుకు 18 మంది అర్హత

కపిలేశ్వరపురం: ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న విద్యకు తోడ్పాటు పొందేందుకు సెంట్రల్ సెక్టార్ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్‌లో వచ్చిన మార్కుల ఆధారంగా స్కాలర్‌షిప్పుకు దరఖాస్తు చేసుకునే అర్హుల జాబితాను రూపొందిస్తారు. దాని తాలూకు అర్హుల జాబితా విడుదలైందని, తమ కళాశాలకు చెందిన 18 మంది 2022–23 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థులు స్కాలర్‌షిప్పు కోసం దరకాస్తు చేసుకునే అర్హత పొందినట్టు అంగరలోని శ్రీసిద్ధార్థ జూనియర్ కళాశాల చైర్మన్ వాకా దివ్య శేఖర్, కరస్పాండెంట్ వి.రాజా తెలిపారు. దరఖాస్తు అనంతరం స్కాలర్ షిప్ మంజూరైన విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు దక్కుతుందన్నారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.రమణ, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమ పాలన



బందనపూడిలో వివిధ పథకాల ద్వారా జగనన్న అందించిన లబ్ధిని వివరిస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

కాజులూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యమౌతుందని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని బందనపూడిలో మంగళవారం సర్పంచ్ దేగల తిరుమలవేణి అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' (ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ సచివాలయం ఆవరణలో జరిగిన సభలో మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లలో గ్రామస్తులకు వివిధ పథకాల ద్వారా జగనన్న అందించిన లబ్ధిని నాయకులు వివరించారు. ప్రజా సంక్షేమానికి అనుగుణంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి మంచి పథకాలను రూపొందించటమే కాకుండా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా వాటిని లబ్ధిదారులకు అందజేయటంలోనూ సఫలీకృతులయ్యారన్నారు. వలంటీర్ వ్యవస్థ అందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గతంలో ప్రతి చిన్న పనికి జిల్లా కలెక్టరేట్, మండల పరిషత్ తదితర కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని జగనన్న సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అన్ని శాఖల అధికారులను స్థానికంగానే అందుబాటులోకి తీసుకవచ్చారన్నారు. ఇంత చక్కటి పాలన నిరంతరం అందాలంటే రాష్ట్రానికి జగనే మరలా సీఎం కావాలన్నారు. అనంతరం 'మా నమ్మకం నువ్వే జగనన్న' పేరుతో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాలు తెలియజేసేలా బోర్డులను ఆవిష్కరించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. వలంటీర్ల ద్వారా వారు కేటాయించిన 10 నివాసాలకు వెళ్లి జగనన్న ప్రభుత్వంలో వారికి కలిగిన లబ్ధిని వివరిస్తూ గత ప్రభుత్వాలకు ప్రస్తుత జగనన్న ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని తెలియజేశారు. కార్యక్రమాల్లో ఎంపీపీ మాత భారతి, జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తుల బుల్లిరాజు, ఎంపీటీసీ సలాది లక్ష్మణరావు, ఉప సర్పంచ్ నల్లమిల్లి బుల్లివెంకటరెడ్డి, ఆర్ఎంసీ డైరెక్టర్లు నల్లమిల్లి ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కపిలేశ్వరపురంలో లబ్ధి చేకూర్చిన వారి వివరాల సామగ్రిని అందజేస్తున్న ఎంపీపీ, గ్రామ ప్రజా ప్రతినిధులు



కోటిపల్లిలో మాట్లాడుతున్న పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్

జగన్‌తోనే ఏపీ అభివృద్ధి

కపిలేశ్వరపురం: సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే ఏపీ అభివృద్ధి చెందుతుందని ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి, కపిలేశ్వరపురం గ్రామ ప్రజా ప్రతినిధులు అన్నారు. స్థానిక సచివాలయం– 2లో మంగళవారం 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతపై ప్రతిజ్ఞ చేశారు. కుటుంబాల వారీగా ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి వివరాలను తెలియజేసే సామగ్రిని సంబంధిత ప్రతినిధులకు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు శీలం భాస్కరరావు, వైఎస్సార్ సీపీ అధ్యక్ష, కార్యదర్శులు కట్టా మురళి, పీతల బంగారం, ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు గ్రామాభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి కార్యదర్శి శివ చక్రవర్తి, పార్టీ నాయకులు పిప్పర సంపతరావు, బంటుమిల్లి సాయి, కుడుపూడి విజయ్, మల్లిపూడి శివకుమార్, అరదాసి శ్రీదేవి, చింతా పెద్దకాపు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగనే మళ్లీ సీఎం కావాలి

కె.గంగవరం: పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపర్చేందుకు మరలా జగన్ సీఎం కావాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పెట్టా శ్రీనివాస్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కుడుపూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సీఎం జగన్‌కు మళ్లీ అధికారంలోనికి వచ్చేలా ఆశీర్వదించాలని ఆయన కోరారు. తొలుత గ్రామంలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధికి సంబంధించిన ప్రచార బోర్డును ఈఓపీఆర్డీ నాగేంద్ర, సర్పంచ్ పెమ్మాడి బేబితో కలసి ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. సచివాలయాల మండల కన్వీనర్ తోకల శ్రీనివాస్, వ్యవసాయ సలహా కమిటీ జిల్లా సభ్యులు బత్తుల అప్పారావు, పార్టీ నాయకులు పెమ్మాడి సత్తిబాబు, చిల్లే నాగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

రాయవరం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ నౌడు వెంకటరమణ అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని లొల్లలో ఎంపీపీ వెంకటరమణ గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చేవా సత్యనారాయణతో కలిసి ఇంటింటా పర్యటించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు వివరిస్తూ చంద్రబాబు మోసాలను ప్రజల్లో ఎండగట్టారు. వచ్చే ఎన్నికల్లో సీఎంగా మళ్లీ జగనే ఎందుకు కవాలనే విషయాన్ని స్పష్టంగా తెలియజేసి, ప్రజల మద్దతు కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా సంక్షేమ బోర్డు జెండాను ఆవిష్కరించారు. క్యాక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, గ్రామ సచివాలయ కన్వీనర్ లంక రాజేష్, వైఎస్సార్‌సీపీ నేతలు వెలగల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.



లొల్లలో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ వెంకటరమణ, చేవా సత్యనారాయణ తదితరులు



ఇప్పనపాడు ఇంటింటి పర్యటనలో వైఎస్సార్ సీపీ నాయకులు

మండపేట: సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలందరికీ అర్హత ఆధారంగా సంక్షేమాన్ని అందిస్తోందని ఎంపీపీ ఉండమట్ల వాసు, వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు పిల్లా వీరబాబు అన్నారు. ఇప్పనపాడు సచివాలయం–2 పరిధిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ పర్యటిస్తూ ఆయా కుటుంబాలవారికి ప్రభుత్వం నుంచి అందిన లబ్ధి వివరాలను తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు వనుం సత్యవతి, జేసీఎస్ కన్వీనర్ బందెల సాయిరామ్, నాయకులు అనంతవరపు ఆశి, శెట్టే లాజర్, తిరుశూల అప్పారావు, చిన్ని గంగాధరం, చింతలపూడి మల్లిబాబు, చిక్కాల వీర్రాజు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తిక మాసం ప్రారంభం



ద్రాక్షారామ భీమేశ్వరాలయ సప్త గోదావరిలో కార్తిక దీపాలు వదిలి పెడుతున్న మహిళా భక్తులు



భీమేశ్వరాలయంలో వేదాశీర్వచనం అందుకుంటున్న మంత్రి వేణు కుటుంబం

రామచంద్రపురం రూరల్: కార్తిక మాసం సందడి మొదలైంది. కార్తిక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని మహిళలు పాడ్యమి పూజలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రముఖ శైవ క్షేత్రం ద్రాక్షారామలోమాణిక్యాంబా సమేత భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని సప్త గోదావరిలో తెల్లవారుజామున అరటి డొప్పలపై ఆవు నేతితో వత్తులను వెలిగించి వదిలి పెట్టారు. అనంతరం క్యూ లైన్లలో భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, వరలక్ష్మి దంపతులు కుటుంబ సమేతంగా తెల్లవారుజామునే ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ ఈఓ పితాని తారకేశ్వర రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. భీమేశ్వరస్వామిని, మాణిక్యాంబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నంది మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందచేశారు. ఈఓ తీర్థప్రసాదాలు, స్వామి జ్ఞాపికలు అందజేశారు. మండలంలోని వెలంపాలెం బ్రహ్మగుండం, వెల్ల కాలువ వద్ద, ఏరుపల్లి శివాలయం, తదితర ఆలయాల వద్ద భక్తులు కార్తిక స్నానాలు ఆచరించారు.

కుమ్మరి శాలివాహన మండల కమిటీ ఏర్పాటు



నూతనంగా ఏర్పాటైన మండల కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు

కె.గంగవరం: స్థానిక కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం మండల కమిటీని సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కోనసీమ జిల్లా అధ్యక్షుడు మానేపల్లి వీరబ్రహ్మం, ప్రధాన కార్యదర్శి దాలిపర్తి భీమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు ఏవీ సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి రమేష్ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో మండల గౌరవాధ్యక్షుడిగా ఆదుర్తి గోపాలరావు, అధ్యక్షుడిగా ఏడిద నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కోటిపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కోశాధికారిగా ఏడిద వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా వానపల్లి రామకృష్ణ ఆదినారాయణ, కోటిపల్లి, తాతారావు, సహాయ కార్యదర్శిగా నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు. సంఘం సంక్షేమానికి, సభ్యుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం పేర్కొంది.

రైతుల సేవలో డీసీసీబీ ముందంజ



గొల్లపాలెంలో సహకార జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పిస్తున్న అధికారులు, బ్యాంక్ సిబ్బంది

కాజులూరు: రైతుల సేవలో డీసీసీ బ్యాంక్ ముందంజలో ఉందని తమ బ్యాంక్ సేవలను ప్రజలు, రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ నోడల్ ఆఫీసర్ కేఏఆర్‌కే రఘు అన్నారు. 70వ సహకార వారోత్సవాల్లో భాగంగా గొల్లపాలెం కో ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ బ్రాంచ్ ఆవరణలో మంగళవారం బీఎం నున్న మాచరరావు అధ్యక్షతన అధికారులు, సిబ్బంది సహకార జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. సభలో ఆయన మాట్లాడుతూ డీసీసీబీ (కో ఆపరేటివ్ బ్యాంక్) వాణిజ్య బ్యాంకులా అన్ని రకాల బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. అంతే కాకుండా వాణిజ్య విధానమే ప్రామాణికంగా కాకుండా రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తమ బ్యాంక్ పని చేస్తుందన్నారు. అందులో భాగంగా రైతులకు తక్కువ వడ్డీపై బంగారు ఆభరణాలపై రుణం మంజూరు చేయడంతో పాటు బ్యాంకులో లాకరు సదుపాయం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల బీసీ సెల్ కన్వీనర్ గుబ్బల ఏసురాజు, పీఏసీఎస్ చైర్మన్ సత్తి శ్రీరామారెడ్డి, సీఏసీఎస్ సీఈఓలు మూలారెడ్డి, వేగి వెంకటసుబ్బారావు(శ్రీను), బ్యాంక్ సిబ్బంది డి.దత్తేశ్వరి, ఎ.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే లక్ష్యంగా జగన్ పాలన

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- జెడ్.మేడపాడులో గడప గడపకూ..



మహిళకు బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్సీ తోట

మండపేట: పేదల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. జెడ్.మేడపాడులో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పార్టీ శ్రేణులతో కలసి ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ విధానాలను వివరించారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ప్రభుత్వ లబ్ధి చేకూరకపోతే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. సీఎం వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని, ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమాన్ని అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన నాయకుడు, ఎమ్మెల్సీ తనయుడు తోట పృథ్వీరాజ్, ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు దేవు ప్రసాదరాజు, పార్టీ అధ్యక్షులు తోరం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం



పామర్రు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు

కె.గంగవరం: మండలంలోని పలు గ్రామాల పాఠశాలల్లో బాలల దినోత్సవాలు, మాజీ ప్రధాని నెహ్రూ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పామర్రు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలో రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. ఎంపీపీ పంపన నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్ పొందేలా విద్యను అభ్యసించాలని అన్నారు. అనంతరం పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూతో పాటు పలు దేశ ప్రముఖుల విగ్రహాలను ఆవిష్కరించి పూలదండలు వేశారు. పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. జెడ్పీటీసీ ఓబులనేని శ్రీవరలక్ష్మి, ఎంఈఓ నాగరాజు, హెచ్ఎం పితాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు చెల్లుబోయిన శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు సాదె కపిల్, చీకట్ల గోపాలం, సలాది శ్రీను, సర్పంచ్ నానాపరపు కళ్యాణి, పాఠశాల పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాజులూరులో..

కాజులూరు: భారత తొలి ప్రధాని నెహ్రూ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని కాజులూరు జెడ్పీ పాఠశాల హెచ్ఎం పంపన కృష్ణమూర్తి అన్నారు. మంగళవారం మండల గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర పాఠశాలల్లో బాలల దినోత్సవ కార్యక్రమాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. నెహ్రూ పుట్టిన రోజైన నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకొంటున్నామన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మండలంలోని మంజేరు, పల్లిపాలెం, కాజులూరు, గొల్లపాలెం కేవీఎస్ పాఠశాలల్లో విద్యార్థులకు పలు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందజేశారు. గొల్లపాలెంలో గాంధీస్టేజీ వద్ద పలువురు స్థానిక నాయకులు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రాయవరం: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు దేశభక్తి అలవరుచుకోవాలని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం వీఎస్ సునీత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తేతల సుబ్బరామారెడ్డి, యోగా గురువు వెలగల ఫణికృష్ణారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరెడ్డి, దాత తెంటు సత్యనారాయణ, ఎంఈవోలు పి.రామలక్ష్మణమూర్తి, వై.సూర్యనారాయణ తదితరులు విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, దేశభక్తి, స్వాతంత్య్ర సమరయోధుల ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, ఒక్క నిమిషం తెలుగులో మాట్లాడడం తదితర పోటీలు నిర్వహించి, విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



కాజులూరులో క్విజ్ పోటీల విజేతలకు మెమెంటోలు అందజేస్తున్న ఉపాధ్యాయులు



రాయవరం జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

వేగుళ్ల చేష్టలకు జనం నవ్వుకుంటున్నారు

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: ఇసుక అక్రమాలకు పెట్టింది పేరుగా చరిత్రలో నిలిచిన టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు చేష్టలను చూసి నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పేదలకు కేశవరం తదితర గ్రామాల్లో ఇళ్లు ఇస్తుంటే ఎమ్మెల్యే వేగుళ్ల ఓర్వలేక తప్పుడు సమాచారంతో రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 2014లో కపిలేశ్వరపురం మండలంలోని ర్యాంపుల్లో ఇసుకను, ద్వారపూడి, కేశవరం గ్రామాల్లోని కొండలను అమాంతం మింగేసిన ఎమ్మెల్యే వేగుళ్ల తీరుకు ఆ పార్టీ గెజిట్ పేపరే ఇసుకాసురుడని పేరుపెట్టిందని గుర్తుంచుకోవాలన్నారు. ఇసుకను మింగేసిన అలవాటుతో ఉన్న ఎమ్మెల్యే వేగుళ్ల ప్రజల కోసం తాను చేస్తున్న పనులకు వక్రభాష్యం చెబుతూ రాజకీయం చేస్తున్నారన్నారు. పేదల లేఅవుట్ల మెరక పనులను అవినీతి చర్యలుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. తాము పెద్ద సంఖ్యలో పేదలకు స్థలాలను ఇస్తున్నామని, నియోజకవర్గంలోని గ్రామాల్లో మెరక పనులకు ఎన్ని లారీల గ్రావెల్ తరలించిందన్న వివరాలను అధికారులు పారదర్శకంగా వెల్లడించారన్నారు. తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యపెట్టే ఎమ్మెల్యే వేగుళ్ల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొడుతున్నారన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



మాచవరం గ్రంథాలయం ఆవరణలో సరస్వతీదేవి విగ్రహానికి పూలమాల వేసిన సర్పంచ్ సీతామహాలక్ష్మి తదితరులు



కపిలేశ్వరపురం గ్రంథాలయంలో వారోత్సవ ప్రాధాన్యతపై మాట్లాడుతున్న ఉపాధ్యాయులు



కాజులూరులో గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ భారతి తదితరులు

రాయవరం: గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాయవరం, మాచవరం గ్రామాల్లో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను సర్పంచులు చంద్రమళ్ల రామకృష్ణ, కత్తుల సీతామహాలక్ష్మి ప్రారంభించారు. లైబ్రేరియన్‌లు ఎస్.రత్నాబాయి, టి.ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచులు మాట్లాడుతూ రోజూ కొంత సమయాన్ని గ్రంథ పఠనానికి వినియోగించాలని సూచించారు. తొలుతగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతి విగ్రహాలకు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నెల 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు లైబ్రేరియన్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు పలివెల శోభన, సచివాలయ కన్వీనర్ తమలంపూడి సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నేత పడాల శ్రీనివాసరెడ్డి, అధిక సంఖ్యలో పాఠకులు, చిన్నారులు పాల్గొన్నారు.

పుస్తకం ప్రాధాన్యతను గుర్తించాలి

కపిలేశ్వరపురం: సామాజిక ప్రగతికి మూలమైన పుస్తకం ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని కపిలేశ్వరపురంలో మంగళవారం నిర్వహించిన 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవంలో వక్తలు అన్నారు. గ్రంథాలయాధికారి దానేటి శివకుమారి ఆధ్వర్యంలో ప్రారంభమైన కార్యక్రమంలో సర్పంచ్ సాకా శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ నాయకులు కె.మురళి, సీహెచ్ పెద్దకాపు, పి.సంపత్‌రావు, పి.శ్రావణ్‌కుమార్ తదితరులు మాట్లాడారు. తొలి ప్రధాని నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

పుస్తక పఠనంతో సామాజిక అవగాహన

కాజులూరు: పుస్తక పఠనం ద్వారా సామాజిక అంశాలపై అవగాహన పెరుగుతుందని ఎంపీపీ మాత భారతి అన్నారు. కాజులూరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయాధికారి కె.ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంపీపీ భారతి, స్థానిక సర్పంచ్ దండంగి సరోజని సంయుక్తంగా ప్రారంభించారు. సభలో ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల విశిష్టతను పాఠకులకు వివరించారు. గ్రంథాలయాధికారి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20 వరకూ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని, విద్యార్థులకు వ్యాచరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేస్తామన్నారు.

ట్రాక్టర్‌పై ఎండుగడ్డి దగ్ధం

కొత్తపేట: స్థానిక సంత మార్కెట్ ప్రాంతంలో ట్రాక్టర్ ఎండుగడ్డికి విద్యుత్ వైర్లు తగిలి గడ్డి దగ్ధమయింది. మార్కెట్ సమీపాన వరి పొలంలో పశుగ్రాసం ఎండుగడ్డిని పలివెలకు చెందిన ఎం.శ్రీనివాస్ తన ట్రాక్టర్‌పై ఎగుమతి చేసుకుని తరలిస్తుండగా మార్కెట్ ప్రాంతంలో విద్యుత్ వైర్లు తగిలి గడ్డి దగ్ధమవుతుండగా స్థానికులు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇచ్చారు. వెంటనే ఇన్‌చార్జ్ ఫైర్ ఆఫీసర్ కేవీవీ రాంప్రసాద్ సిబ్బందితో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. రూ.30 వేలు నష్టం ఉంటుంది.